# జలజలమని రాలే ఆ కన్నీళ్లల్లో...

డాక్టర్ సమ్మనూరు రమేష్ బాబు

"నేనందించే దొకటే నా మనసొకటే
ఎప్పుడో అందుకున్నావు కదటే
శ్వాస విడినా నీ ధ్యాస తప్పదు
మరు భూమి చేరినా నీవు మరవుకురావు"

కళ్లలో నీళ్లు తిరిగాయి డాక్టర్ మనోరమకి!

"మరణము పిదప ఏమున్ననేమి
నీ స్మరణయే నాతో రానున్నది
జన్మంటూ నాకొకటుంటే
నీ జపమే చేసుకొంటూ వస్తాను"

గుండె బరువెక్కి పోయింది. దుఃఖం భరించ లేకుంది.

"కాదనబోకు కాల రాయకు
కసాయి హృదయంతో తీసిపారేయకు
కాలాన్ని మరచి కళ్లంతా తెరచి
కాచుకొని ఉంటాను నీ తీయని మాట కొరకు"

"నో! నో!!" అంటూ వెక్కివెక్కి ఏడుస్తోంది మనోరమ.

ప్రభు చివరిసారిగా రాసిన ఉత్తరం ఆమెకింకా జ్ఞాగుర్తుంది.

"మనూ!

ఎందుకో ఏమో చెప్పలేను కాని నీపైన నే పెంచుకొన్న అనురాగం, ఆత్మీయత, అనుబంధం అనంతంగా ఎదిగి పోతోంది. ఎదిగిపోతూనే ఉంది . ఉంటుంది!

నాశరీరంలోని ప్రతి అణువులోనూ కనిపించేవి శత సహస్రా క్షౌహిణీలలో నీ రూప సౌందర్యరేఖలే! ప్రతి కదలికలోనూ వినిపించేవి నీ మధుర భాష్యాల విచ్చుకున్న తొలి గులాబీ రేకులే!

మరచి పోలేను. నా మనసును చంపుకోలేను. నన్ను కాదన్నావు. నాతో కలిసి జీవితాన్ని పంచుకోలేనన్నావు.

నేనంటే ఇష్టం లేని నిన్ను బలవంత పెట్టడం నా వ్యక్తిత్వాన్ని కించపరచుకోవడమే. నాపైన జాలిపడి నన్ను పెళ్లి చేసుకొనేందుకు నీవు సిద్ధమైనా నేను మాత్రం ఒప్పుకోలేను.

ప్రేమ అనిర్వచనీయము. అందుకే దాన్ని గురించి నేనెప్పుడూ ఏమి చెప్పను. అయితే నీకు మాత్రం ఒక



విషయం చెబుతున్నాను ప్రేమ ఎంత గొప్పదైనా ఆత్మాభిమానం కన్నా గొప్పది కాదు అభిమానాన్ని సైతం చంపుకొని ప్రేమభిక్షపెట్టమని అడిగేస్థాయికి నా హృదయం దిగజారదు నా శవమైనా ఆ స్థితికి తల ఒగ్గదు.

ప్రేమను ప్రేమగానే ప్రేమిస్తాను కాని అభిమానాన్ని త్యజించి అయినా ప్రేమించేంతటి ప్రేమ పిపాసిని కానునేను ప్రేమ ఆరాధిస్తాను కాని అభ్యర్థించను ప్రేమికుణ్ణే కాని ప్రేమ భిక్షకుణ్ణి కాను

ఇక నిన్నెప్పుడూ కలిసేందుకు ప్రయత్నించను బహుశా నా యీ నిర్ణయం నీకు సంతోషాన్ని కలిగించవచ్చు. అయినా ఇది నా ఆత్మ నిర్దేశాను సారం నేను తీసుకొన్న నిర్ణయం మాత్రమే'ఒకరికోసం కాదు''

నా ఆశలు, ఆశయాలూ నాలోనే ఉండనీ' నా కలలు , కల్పనలూ నాలోనే దాగనీ' నే పెంచుకొన్న ఊహలు , నే చిత్రించుకొన్న రూపాలు – అన్నీ నాలోనే కలిసిపోనీ'

నా దొక్క కోరిక మాత్రమే'

నాకేమైనా జరిగితే అంటే నేను ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతే ఎవరేడ్చినా, ఎందరేడ్చినా నేను. అఫ్‌కోర్స్ నా ఆత్మ పెద్దగా బాధ పడదు కాని నీ కళ్ళ నుండి రాలే ప్రతి కన్నీటి చుక్కకూ ఈ ఆత్మ ఘోషిస్తుంది

నీ కంటి తడిని చూచి భరించే శక్తి ఈ ఆత్మకు లేదు అందుకే దయచేసి నా కోసం మాత్రం ఎప్పుడూ ఏడవకు'

మరో మాట'

మానసికంగా నేను పేదవాడిని కావచ్చు

నాలో ఉన్న మంచితనం, మానవత్వం, మమకారం– అందుకు కారణాలయితే అది నా తప్పుకాదు హద్దులు ఏర్పరచుకుంటే అది మంచితనం కాదు. అవధులంటూ రూపొందించుకుంటే అందులో మానవత్వం కానరాదు నీ నా తరతమ వాదాలంటూ పెంపొందించుకొంటే అందులో మమకారం నివసించదు అయినా మమతన్నది లేనివాడు మనిషి కాడని, మనుగడకు అనర్హుడని నీకు మాత్రం తెలీదా? ఏ విషయంలో నైనా సరే 'ఎక్స్‌ట్రీమ్ ఎండ్స్' పనికి రావన్నావు కాని నేనెందుకో దాన్ని వదల్లేకపోయాను నీవు నన్నో 'ఎక్సెప్షన్' అన్నావు చివరికి నాకా 'ఎక్స్‌ప్రెషన్' మిగిలిపోయింది'

శారీరకంగా కూడా నేను పేదవాడినే .

బాహ్యసౌందర్యానికే ప్రేమ సామ్రాజ్యంలో పట్టం పొందే అర్హత ఉంటే నేను చేయగలిగిందేమి లేదు కుంటివాని ప్రేమ కుంటిదికాదు గుడ్డివాని ప్రేమ గుడ్డిది కాదు మూగవాని ప్రేమ మూగది కాదు. బలహీనుని ప్రేమ బలహీనమైనది కాదు గుండెలో తుళ్లించి పొంగుకొచ్చే ఆ ప్రేమ వెల్లువ ముందు పంచ మహా సముద్రాలు కూడా నిలువలేవు. అయినా ఆత్మ సౌందర్యాన్ని గణించక

# జలజలమని రాలే ఆ కన్నీళ్లలో ...

కేవలం వ్యక్తిని మాత్రమే పరిశీలించి, ఆ వ్యక్తిత్వాన్ని విస్మరించి, 'ప్రేమ' అనే పదాన్ని ఈ మానవ చరిత్రలోకి తీసుకొని వచ్చి ఉంటే .

లైలా మజ్నూలు, రోమియో జూలియట్‌లు, సలీమ్ - అనార్కలీలు , దేవదాసు–పార్వతీలు, గౌతమి పుత్ర శాత కర్ణి–శ్రీలేకలు, సోహినీ–మహీవాల్‌లు, షిరిన్–ఫర్హాద్‌లు వచ్చి ఉండేవారా?

అవి కల్లలైనా కళ్లెదుట జరిగిన సత్యాలే అయినా, అవి నేర్పిన సారాంశాన్ని జీర్ణించుకోలేనంత చిన్న దానివా నీవు? ఎందుకో సరిగా అంచనా వేయలేను కాని ఏదో 'మెటీరియలిస్టిక్ బేస్' మీద నన్ను కాదన్నావు ఇష్టం లేక మాత్రం కాదు ఏదో అడొచ్చింది అడిగినా చెప్పక, నాకు సరిదిద్దుకొనే అవకాశం కూడా ఇవ్వలేదు 'లెట్ యిట్ బి' '

ఆర్థికంగా నేను పేదవాడినన్న విషయం నేను మరువను.

ప్రేమనగర్ సృష్టించిన వాడే ప్రేమికుడైతే, తాజ్‌మహల్ కట్టించిన వాడే ప్రేమకు అర్హుడైతే– నేను ప్రేమికుణ్ణి కాను దివ్య రమ్య ఆకాశ హర్మ్యాలను అందించడమే ప్రేమకు కానుకైతే, సంగీత నృత్య కళా మందిరాలను ఇవ్వడమే ప్రేమకు గుర్తైతే – నాకసలు ఆ ప్రేమే వద్దు

ఎదలోని పొదపొదలో పొదివి పొదివి దాచుకోవడం తప్ప, మదిలోని పొరపొరను కొసరికొసరి పంచి పెట్టడమే తప్ప నా ప్రేమకు ఇంకేమి తెలియవు'

'ఆల్‌రైట్'' ఏది ఏమైనా నా ప్రేమ నిన్ను శపించలేదు దానికా శక్తి లేదు అనుక్షణం నిన్ను ప్రేమించే ఆ ప్రేమ, నిన్ను మనసారా ఆశీర్వదిస్తుందే తప్ప నీ చెడును కోరలేదు

## నా హృదయము

అంతులేని కోర్కెలు
ఆశలు, ఆశయాలు
అన్నింటికి నిలయము
చిన్నారి నా హృదయము

ఆ కోర్కెలు, ఆశలు
ఆశయాలు ఫలింప
అది ఆనందంతో
పద పడి నర్తించును

ఫలింపని తరుణాన
బాధ నొంది క్రుంగదు
ఫలము నపేక్షించుచు
ధ్వనించు నుజ్జ్వలించి

భారతి

ఒక్క క్షణం గడిచిపోతే తిరిగి రాదు నిర్ణయాలు తీసుకోవడంలో ఎంత విశిష్టతను కనబరచాలో, ఎప్పుడు తీసుకోవాలన్న విషయంలో కూడా అంతే విజ్ఞతను కనబరచాలి

ఇంతకంటే నేనెక్కువ చెప్పలేను నీ నుండి సమాధానాన్ని మాత్రం ఆశిస్తున్నాను

–ప్రభు"

–దానికి తను రాసిన ఉత్తరం ఒకే ఒక అక్షరం 'నో''

దీర్ఘంగా నిట్టూర్చింది మనోరమ

'డాక్టరుగారు' రండి రండి' ప్రభుగారిని తీసుకెళుతున్నారు - వార్డ్ బాయ్ చెప్పి వెళ్ళిపోయాడు

కదలలేక కదలలేక కదలిపోయింది మనోరమ'

* * * *

ఆ ఊరు మొత్తం శ్మశానవాటికకు తరలివచ్చింది. ప్రభుని చివరిసారిగా చూడడానికి'

ప్రభు అంటే ఆ ఊరి వారికి కనిపించే దైవం' పెద్ద చదువు చదివినా, విదేశాలకు ఆఫర్ లొచ్చినా వెళ్లక, ఆ పల్లెటూరిలో సామాన్యమైన జీవనాన్ని గడిపేందుకు సిద్ధపడ్డవాడు ఆ ఊరిలో పేరుకు పోయిన జాతిమత కుల వివక్షను రూపుమాపేందుకు అహోరాత్రులూ ప్రయత్నించినవాడు ప్రభు'

విద్యాగంధం లేక మూఢాచారాలతో మ్రగ్గిపోతున్న ఆ ఊరి ప్రజలలో అక్షరజ్ఞానాన్ని కలిగించి, ఇంగిత జ్ఞానాన్ని జోడించి క్రొత్త ఉరవడిని సృష్టించడానికి అహర్నిశలూ శ్రమించినవాడు ప్రభు'

'ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్' అన్న గురజాడ ఆవేదనని తెలిపి 'గట్టి మేల్ చేసి చూపెట్టవోయ్ అంటూ ప్రజల్లో చైతన్యం తెచ్చినవాడు'

మరి అంతటి వానికి అర్ధాంతర మరణమా?

అనుకోని దారుణమా?

మానవత్వంకోసం తపించిపోయిన మహాత్ములను ఈ ప్రజలు ఎలా గుర్తించారో అలాగే ప్రభుని కూడా గుర్తించారు'

నమ్మిన ఆదర్శాల కోసం అభ్యుదయ భావాలతో ముక్కుకు సూటిగా నడిచే మనిషికి అడుగడుగునా ప్రమాదాలే' ప్రభు అజాతశత్రువు కాదు. దొంగసారాను పట్టించినందుకు గుర్తుగా, దొంగనోట్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చినందుకు కానుకగా, రాజకీయపు అరాచక దోపిడీని దగాని . కుట్రని ఎదుర్కొన్నందుకు ఫలితంగా, రహస్యంగా నడిపే సంఘవిద్రోహక కార్యకలాపాలని అరికట్టినందుకు ప్రతిఫలంగా .


ప్రభు ఆహుతైపోయాడు అన్యాయాగ్నిలో భస్మమైపోయాడు ఎవరా పని చేసింది అన్నది ప్రశ్నగానే మిగిలినా

ఎందుకా పని చేసింది అన్నది తెలియకనే తెలిసినా

ఎవరూ చెయ్యగలిగిందేమి లేదని ఎవరికి వారే చెప్పుకొంటున్నారు

ప్రభుత్వం తరఫున వివిధ శాఖామాత్యుల సంతాప

# ఈ·వేమన·పద్యాలు




పెదవి కొఱుకుదురిల ధదరామృతంబని
చొంగ కడుపులోన జొచ్చునటుల
మలము తిత్తి మీద మనసెట్లు పుట్టెనో
విశ్వదాభిరామ వినుర వేమ

సందేశాలు కోకొల్లలుగా వచ్చిపడ్డాయి

పత్రికలలోని పతాక శీర్షికలంతా ఆ వార్తలతో నే నిండిపోయాయి.

మానవత్వం మరణించిందన్నారు

మంచితనం మట్టిపాలైందన్నారు

ఇంకా ఎందరో ఏవేవో అన్నారు అంటూనే ఉన్నారు

స్మారక చిహ్నాలంటున్నారు శిలా విగ్రహాలంటున్నారు

ఎందరు ఎన్ని రకాలుగా అనుకొంటున్నా -

మనోరమ మాత్రం శిలా ప్రతిమలా ఉండిపోయింది

ఎన్నో శవాలను కాలుస్తూ, మరెన్నో శవాలను పూడుస్తూ పూర్తిగా హృదయమన్నదే మరచి,

## జలజలమని రాలే ఆ కన్నీళ్లలో ...

కంటనీరు పెట్టని కాటికాపరి కన్నీళ్లను చూచి మనోరమలో విచిత్రమైన అనుభూతి కలిగింది

నీవు' ఏడుస్తావా? - ఎందుకో అనేసింది అనాలోచితంగా'

'అమ్మా! నేను మనిసినే అమ్మా'నాకూ కన్నీల్లుంటాయి తల్లీ' ఎందుకో తెలుసా? యిలాంటి పున్యాత్ముడు సస్సిపోతే ఏడవడానికి' నాలో కూడా సీమూ, నెత్తురూ ఉందమ్మా' ఎందుకో సెప్పనా? యిలాంటి దరమ పబువు నా కాడికొస్తే కాల్సి బూడిద సేయడానికి' అమ్మా ఏడుస్తున్నాడు వాడు

వాడేం మాట్లాడుతున్నది వాడికి తెలుసో తెలియదో కాని, మనోరమ కళ్ల నుండి మాత్రం జలజలమని నీళ్లు పొంగుకొచ్చాయి

నిబ్బరంగా లేచాడు కాటికాపరి

'బాబూ' ఎవరి పని వారు సెయ్యడంలోనే ఆనందముందని నీవు సెప్పావ్' ఆ ఆనందంలో హాయిగా నవ్వేసుకోవడమే బతుకని నీవే సెప్పావ్' అందుకే నా పని సేతున్నా హాయిగా నవ్వుకొంటూ ఆ పైన బతుకంతా ఏడ్చుకొంటూ ' అని బిగ్గరగానే ఏడుస్తూ ఆ కాటికాపరి శవానికి నిప్పుపెట్టాడు

కృష్ణ కృష్ణ, నారాయణ నారాయణ, ఖుదా, మైగాడ్ - రకరకాల శబ్దాలు వినవచ్చాయి

'పభు' అని మాత్రం అనుకోగలిగింది మనోరమ

ఎంత వద్దనుకొన్నా నిగ్రహించుకోలేక పోయింది కళ్ల నుండి కారుతున్న నీటి చుక్కలు వెచ్చగా గుండెను తడిపేస్తున్నాయ్'

దాన్ని చూసి భరించలేనట్లుగా ఒక్కసారిగా కాలుతున్న ప్రభు శవం పైకి లేచేందుకు విఫల ప్రయత్నం చేసింది

ఆ వెలుగులోని ఎర్రదనం వల్ల మనోరమ కళ్లనుండి నీటి చుక్కలు రాలిపడుతున్నట్లు లేవు. నెత్తుటి బిందువులే రాలుతున్నట్లున్నాయి

ఎప్పుడో ప్రభు రాసింది గుర్తుకొస్తోంది మనోరమకి

ఏమని పాడని వేళ
ఎదలోన సుళ్లు తిరిగిన వేళ'
నిగ్రహమే జీవితమని
నిబ్బరమే భవిష్యత్తుకు మార్గమని'

నేనొకడినే కాను ఈ లోకం
నాకోసమే కాదు నీ శోకం'
వృధాగా క్షణాన్ని గడవనీకు
బాధలో ధ్యేయాన్ని మరువబోకు'

నా సమాధిపై దీపముంచకు
చీకటి గుండెల వెలిగించక మానకు'
నాకోసం చింతిస్తూ కూచోకు
అలమటించే హృదయాల ఓదార్చేందుకు వెనుకాడకు'
ఇది నేను నీకిస్తున్న
వారసత్వపు హక్కు'
నీవందుకొని అనుసరించాలి
దివ్య వేద వాక్కు'

గుండెను పిండేసే అనుభూతి గింగుర్లు తిరుగుతోంది

అర్థంకాని అవ్యక్త రీతిలో · అదెందుకో కొట్టుకుంటోంది' అయితే ఒకటి మాత్రం స్పష్టం.

ప్రభు ఆశయాలను నెరవేర్చటానికి మనోరమ నిశ్చయించుకొన్న విషయం! - □